సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 04, జూన్ 2024 పేజీలు - 8

# స్ఫటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్య క్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరా ధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహెూమం నిర్వ హించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 28,80,593.

# పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించాలి

## కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా పరిశీలకులు మనోజ్‌కుమార్ మానిక్ రావు



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

నేడు నల్గొండ పట్టణం సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న గోదాంలో నిర్వహించనున్న పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపును సజావుగా, ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి అన్నారు. సోమవారం ఆయన కౌంటింగ్ ఎన్నికల పరిశీలకులు ఉపేంద్ర కుమార్ తో కలిసి దుప్పలపల్లి గోదాంలో పార్లమెంటు ఎన్నికల ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను, అలాగే కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందే అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ఓట్ల లెక్కింపుకు సంబంధించిన వివరాలను రౌండ్ల వారిగా మీడియాకు, ప్రజలకు తెలిసే విధంగా ముఖ్యమైన ప్రాంతాలలో పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే కౌంటింగ్ కేంద్రంలో ఏజెంట్లు, అభ్యర్థులు, సిబ్బంది అలాగే కౌంటింగ్ హాల్ ఇంచార్జ్ తదితరులకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. వీరి వెంట రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఇతర జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత

- కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు
- ఎన్నికల కౌంటింగ్‌కి 630 మంది అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు
- జిల్లా ఎస్పి చందనా దీప్తి



**నల్గొండ జిల్లా బ్యూరో**

పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ అనిశెట్టి దుప్పలపల్లి గోడౌన్స్ నందు ఏర్పాటు చేసిన ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికతో పాటు ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత జిల్లా పరిధిలో ఏ చిన్నపాటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దాదాపు 630 మంది అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి అన్నారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని నలుగురు కంటే ఎక్కువగా గుంపులు గుంపులుగా తిరగటం చేయకూడదని తెలిపారు. అదేవిధంగా ఎన్నికల నియమావళి ప్రకారం అనుమతులు లేకుండా సభలు సమావేశాలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరు అయ్యే అధికారులు సెల్ ఫోన్లు, నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటల్స్, లిక్విడ్, వాటర్ బాటిల్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద విధులకు హాజరయ్యే ప్రధాన ఏజెంట్లు/కౌంటింగ్ ఏజంట్లు/మీడియా ప్రతినిధులు ఎన్నికల అధికారి జారీచేసిన ఫోటో గుర్తింపు కార్డు తప్పక వెంట ఉంచుకొని తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. వాహనాలకు ట్రాపిక్ ఇబ్బంది కలగకుండా కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే వాహనాలు పార్క్ చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు.

# ప్రభుత్వం కులగణన చేసి రిజర్వేషన్లు పెంచుతారనే విశ్వాసం బీసీలకు ఉన్నది

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్
- రాష్ట్రంలో ప్రత్యేక కులగణన కమిషన్ ఏర్పాటు చేయాలి
- కేసీఆర్ చేసిన పొరపాటు రేవంత్ రెడ్డి చేయడనే అనుకుంటున్నాం
- రిజర్వేషన్లు పెంచి బీసీల వాటా బీసీలకు దక్కాకే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలి
- స్థానిక ఎన్నికలు మూడు నెలలు వాయిదా వేయాలి
- మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

మునుగోడు, మేజర్‌న్యూస్ : కుల గణన విషయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీని కచ్చితంగా నెరవేరుస్తారనె ఇప్పటికీ నమ్ముతున్నామని, రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్తారని బిసిలు విశ్వసిస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మునుగోడు మండలం పలివెల గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 4న ఎన్నికల కోడ్ ముగియగానే రాష్ట్రంలో కులగనణ చేపట్టడానికి ప్రత్యేకంగా ఒక కులగనణ కమిషన్ ను ఏర్పాటు చేసి తక్షణమే కులగణన ప్రక్రియను మిగతా 2లో



సూర్య విలేకరులు కావలెను

నల్లగొండ జిల్లాలోని దేవరకొండ డివిజన్, గుడిపల్లి, నకిరేకల్, తిప్పర్తి, నార్కట్‌పల్లి, చిట్యాల, గుర్రంపోడు, మాడ్గులపల్లి, వేములపల్లి, త్రిపురారం, మిర్యాలగూడ టౌన్.
సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట స్టాఫర్, సూర్యాపేట టౌన్, మఠంపల్లి, కోదాడ డివిజన్, హుజూర్‌నగర్ రూరల్, నేరేడుచర్ల రూరల్, ఆత్మకూరు (ఎస్).
యాదాద్రిభువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ టౌన్, ఆలేరు, రాజాపేట, మోటకొండూరు, ఆత్మకూరు (ఎం), భువనగిరి టౌన్, భువనగిరి రూరల్ విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు
దోసపాటి సత్యనారాయణ
ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

సూర్య

04-06-2024 మంగళవారం

### ప్రభుత్వం కులగణన చేసి

# రిజర్వేషన్లు పెంచుతారనే విశ్వాసం బీసీలకు ఉన్నది

*(మొదటిపేజీ తరువాయి)*

ప్రారంభించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి జాజుల శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. బిసి రిజర్వేషన్లు పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు వెళతామని అధికారికంగా ఈరోజు వరకు ఎక్కడ కూడా చెప్పలేదన్నారు. బీసీలకు గతంలో రిజర్వేషన్లు తగ్గించి అన్యాయం చేసిన కేసీఆర్ చేసిన పొరపాటు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేయడని తాము ప్రగాఢంగా నమ్ముతున్నామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పరిపాలనలో బీసీ కులాల లెక్కలు తీయకుండా బీసీ రిజర్వేషన్లు తగ్గించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలను రాజకీయంగా గొంతు కోశారని, బిసి కులగనణ నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొనడమే కాకుండా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఎన్నికల బహిరంగ సభలలో అదేవిధంగా, స్వయంగా బీసీ సంఘాలకు హామి ఇవ్వడంతో బీసీలు విశ్వసించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి విశేషంగా కృషి చేశారని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర క్యాబినెట్లో, అదేవిధంగా రాష్ట్ర అసెంబ్లీలో సమగ్ర కులగనణ చేపడతామని ఏకగ్రీవ తీర్మానం చేశారని అందుకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 26ను తీసుకువచ్చి 150 కోట్ల బడ్జెట్ కూడా కేటాయించిందని ఆయన అన్నారు. జనాభా దామషా ప్రకారం 50% కోటా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు బీసీలకు అన్ని రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా దక్కాలని ఇందుకు బీసీలంతా సంఘటితంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. కులగణన, రిజర్వేషన్ లపై రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి లు పదే పదే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా హామీ ఇచ్చినందున వారి మాటలను విశ్వసిస్తున్నామని ఎన్నికలు కోడ్ జూన్ 4న ముగియగానే రెండు మూడు రోజుల్లోనే రాజ్యాంగబద్ధమైన ప్రత్యేకంగా ఒక కులగనణ కమిషన్ ను ఏర్పాటు చేసి ఆ కమిషన్ ద్వారా సమగ్ర కులగనణ చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. గతంలో రిజర్వేషన్లు తగ్గించి బీసీలను రాజకీయంగా అణచివేసిన వాళ్లే తెర వెనక ఉండి బీసీలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. నిజంగా బీసీలకు ఏ పార్టీ అయినా, ఎ ప్రభుత్వమైనా అన్యాయం తలబెట్టాలని చూస్తే ముందు వరసలో ఉండి పోరాడేది మేమే అని, ఇది గమనించాలని ఆయన బీసీలను కోరారు. త్వరలోనే కులగనన ప్రక్రియను వేగవంతం చేయడం కోసం ప్రత్యేక కులగనణ కమిషన్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ 136 కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలవనున్నట్లు ఆయన ప్రకటించారు. బిహార్ రాష్ట్ర తరాహాలోని తెలంగాణ రాష్ట్రంలో కూడా కులగనణ చేపట్టి బీసీలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. బీసీ కులగనణ సాధించడానికి ప్రభుత్వం మీద పార్టీలకతీతంగా బీసీ సంఘాలు కుల సంఘాలు జేఏసీగా ఏర్పడి పోరాడాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సర్పంచుల పోరం రాష్ట్ర నాయకులు జనగాం రవీందర్ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్, రాష్ట్ర కార్యదర్శి బూడిద మల్లికార్జున యాదవ్, జిల్లా నాయకులు ఈదులకంటి కైలాస్, గణం నరసింహ, వీరమల్ల కార్తీక్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# తాడిచెట్టు పై నుండి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : తాడిచెట్టు పైనుండి పడి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అనంతుల లింగయ్య (56) వృత్తి రిత్యా రోజువారీగా తాడు ఎక్కడానికి వెళ్లి తాడు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కాలుజారి తాటి చెట్టు పై నుండి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. కాగా చికిత్స నిమిత్తం 108 వాహనంలో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడం అభినందనీయం

**- ఎరుకల వెంకటేష్**




తుర్కపల్లి మేజర్‌న్యూస్ః తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి జిల్లా కలెక్టర్ కార్యలయం ఆహ్వానం మేరకు సికింద్రబాద్ పెరెడ్ మైదానంలో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ముగింపు ఉత్సవాలలో పాల్గోన్నందుకు సంతోషంగా ఉన్నదని తెలంగాణ ఉద్యమనేత ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాటలాడుతు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో తెలంగాణ ఉద్యమకారులను ఏనాడు పటించుకోలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను అన్ని విధాలుగా గుర్తించడం అభినందనీయం అని అన్నారు. అదేవిదంగా తమను అన్ని విధాలుగా ఆదుకోవాలని కూడ విజ్ఞప్తి చేసారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జేఏసి పూర్వ అధ్యక్షులు కొదండరాము, జిల్లా అధ్యక్షులు పూస శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమకారుల జిల్లా తరుపున వీరికి ప్రత్యేక ధన్యవాదంలు తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉద్యమకారులు సుంకరి పెంటయ్య, గుంటీపల్లి సత్తయ్య, అరిగె మహిపాల్, రవి, గుండబోయిన కృష్ణ మూర్తి, లింగంపల్లి రవి తదితరులు ఉన్నారు.

# రక్తదానం అభినందనీయం



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : రక్తదానం అభినందనీయమని పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారు ఎస్ ఎస్ రావు అన్నారు. రక్తహీనతతో బాధపుడుతున్న కొమరబండకు చెందిన వెంకటేశ్వర్లుకు అవసరమైన రక్తాన్ని ఖమ్మం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న కోదాడ వాసి తోట కిరణ్ రక్తదానం చేశారు. తోట కిరణ్‌ను పలువురు అభినందించారు. తుమ్మలపల్లి వెంకటరమణారెడ్డి, చైర్మన్ పందిరి నాగిరెడ్డి, ఇమ్మడి సతీష్ బాబు పాల్గొన్నారు.

# కౌండిన్య గౌడ సంఘం పట్టణ అధ్యక్షుడి గాలి శ్రీనివాస్ గౌడ్

### నియామక పత్రం అందించిన జాతీయ అధ్యక్షుడు కెఎల్ఎన్ ప్రసాద్

కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : కౌండిన్య గౌడ సంఘం పట్టణ అధ్యక్షుడి గాలి శ్రీనివాస్ గౌడ్‌ను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు కెఎల్ఎన్ ప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. గాలి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తనను నియమించిన కెఎల్ఎన్ ప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు. గౌడ సంఘం నాయకులు పుట్టా వెంకటేష్, కారింగుల అరవింద్, జి పాపారావు, డి సాంబయ్య, రాంబాబు పాల్గొన్నారు.



# మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి జన్మదిన వేడుకలు

**- నాగారం శంకర్**



భువనగిరి, మేజర్‌న్యూస్ ః విద్యార్థి సంఘాన్ని ఇంటి పేరుగా మార్చుకున్న ఎన్ఎస్‌యుఐ వెంకటన్న, యువ నాయకుడు, విద్యార్థుల సమస్యలను పరిష్కార దిక్చూచి, శ్రమకు మారు పేరు, రైతు బిడ్డ, కృషివలుడు, కాంగ్రేస్ పార్టీకి కంచుకోట, క్రమశిక్షణ కల్గిన ప్రజా నాయకుడు, ఎంత త్తుకు ఎదిగిన ఒదిగి ఉండే మనస్వత్వం కలిగిన నాయకుడు, పోరాటయోధుడు, భువనగిరి మున్సిపాల్ ప్రథమ పౌరుడు పోతంశెట్టి జన్మదినం సందర్భంగా భువనగిరి పట్టణంలో, మండలంలో, నియోజకవర్గంలో పండుగ వాతవరణం ఏర్పాడినది. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీనగర్‌లో ఉన్న శివాలయంలో కాంగ్రేస్ పార్టీ ఎస్సీ సెల్, రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున్న ప్రత్యేక పూజలు నిర్వహించి, జన్మదిన శూభాకాంక్షలు తెల్పారు. అదేవిదంగా మున్సిపాల్ పారిశుద్ధ్య కార్మికులకు టీఫిన్స్ అందించడం జరిగినది. ఈ కార్యక్రమములో వెలిగె సురేందర్, సామల భాస్కర్, రంగ రవి, పల్లెపాటి రామాజనేయులు, చల్లగురుగుల రఘు రాజు తదితరులు పాల్గోన్నారు.

# జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్‌ను కలసిన భూక్య సంతోష్ నాయక్



భువనగిరి మేజర్‌న్యూస్ః లంబడి హక్కుల పోరాట సమితి యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్‌ను మర్యాదపూర్వకంగా కలసినారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి నారు. గిరిజన తండాలు అబివృద్ధి విషయంలో, 10శాతం రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు, భారతదేశంలో ఒకే కులము, ఒకే భాష మాట్లాడే బంజారాల భాషను "గోర్ బొలీ నీ 8 షేడ్యుల్డ్‌లో చేర్చాలని చర్చించినట్టు తెల్పారు.

# పోతంశెట్టికి జన్మదిన శూభాకాంక్షలు తెల్పిన వంగపల్లి మహేందర్

భువనగిరి(మూటకొండూర్) మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణ ప్రథమ పౌరుడు పోతంశెట్టి జన్మదినం సందర్భంగా మూటకొండూరు మండల వర్కింగ్ ప్రసిడెంట్ వంగపల్లి మహేందర్ ఆద్వర్యంలో పోతంశెట్టిని ఘనంగా పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శూభాకాంక్షలు తెల్పారు. ఈ సందర్భంగా మాటలాడుతు రాబోయో రోజులలో ఉన్న రాజకీయ పదవులను ఆందుకోవాలని , శ్రీ యాదగిరి లక్ష్మినరసింహ స్వామి దీవెనలు నిండుగా ఉండాలని కోరుకుంటున్నట్టు తెల్పారు. ఈ జన్మదిన వేడుకలలో మాజీ మండల అధ్యక్షులు సినబోయిన మల్లేష్ యాదవ్, మొటకొండేర్ పట్టణ అధ్యక్షులు అనంతల నవీన్ రెడ్డి, యూత్ కాంగ్రేస్ జిల్లా నాయకులు జంపాల నాగ చందర్ పాల్గోన్నారు.



# సూర్యవంశీ అరెకటిక సంఘం ఎన్నికలు



భువనగిరి మేజర్‌న్యూస్ఃసూర్యవంశీ అరెకటిక సంఘం భువనగిరి పట్టణ ఎన్నికలను జిల్లా అధ్యక్షులు గౌలికార్ కిషన్ జీ ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద మాధవ ఫంక్షన్‌లో నిర్వహించారు.భువనగిరి పట్టణ అధ్యక్షులుగా హిరెకార్ బాలజీ,ప్రదాన కార్యదర్శగా అంజన్ కుమార్,ఉపాధ్యక్షులుగా సందీప్,కోశాదికారిగా జయరావును నియమించారు.ఈ సందర్బంగా మాటలాడుతు త్వరలోనే మండల వారిగా కూడ ఎన్నికలు నిర్వహించచడం జరుగుతుందని సంఘంను అన్ని విధాలుగా బలోపేతం చేయాలని అన్నారు.నూతనంగా నియామకం అయిన వారు సంఘం కొరకు అన్ని విధాలుగా అబివృద్ధి చేస్తు ముందుకు సాగాలని కోరారు.ఈ సందర్బంగా నూతన కమీటికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులక్రితం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు. అంటే సంక్షోభ తీవ్రత ఎంత ఆందోళనగా ఉందన్నది తెలుస్తోంది. ఇక ఈ పరిస్థితిని చక్కదిద్దడం తనవల్ల కాదన్న అభిప్రాయానికి దాస్ వచ్చేశారు. వాస్తవానికి వృాఎద్ధిరేటు ఐదు శాతానికి పడిపోవడం ఆశ్చర్యంగా ఉందని శక్తికాంతదాస్ నోటివెంట అలాంటి మాటలు రావడాన్ని బీజేపీ పెద్దలు ఊహించి ఉండరు. ఎందుకంటే ఏరికోరి శక్తికాంతదాస్‌ను ఆర్‌బీఐ గవర్నర్‌గా ప్రధాని మోడీ తెచ్చిపెట్టుకున్నారు. ఇప్పుడు ఆయన కూడా చేతులెత్తేయడం గమనార్హం. సంక్షోభాన్ని గట్టెక్కిస్తారని ఆశించిన బీజేపీ నేతలకు ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు రుచించకపోయి ఉండొచ్చు. ఎంతోకొంత పడిపోతుందని అంచనా వేశాం తప్ప ఇంత తక్కువగా ఉంటుందని అనుకోలేదని వృాఎద్ధిరేటును చూసి ఆయన ఆశ్చర్యపోవడంలో వింతేమీ లేదు. కేంద్రంలోని కార్పొరేట్ వింగ్‌లో ఆర్థిక సెక్రటరీగా గుర్తింపు తెచ్చుకున్న శక్తికాంతదాస్‌కు ఆర్థిక పరిస్థితి గురించి ముందుగానే అంచనా లేదనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఆయన మోడీకి నమ్మినబంటు. ప్రస్తుత పరిస్థితుల్లో మందగమనాన్ని అంచనా వేసి చెప్పడం కష్టమేనని చెప్పిన గవర్నర్.. రెండో త్రైమాసికంలో వృాఎద్ధి మరింత కుంగిపోయే అవకాశం ఉందని చెప్పకనే చెప్పారు. అయితే, ఉద్దీపన చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగంగా పుంజుకుంటుందన్న ఆశ ఆయనకు ఏ కోశానా లేదు. పొమ్మనలేక పొగపెట్టినట్టుగా రఘురామ్‌రాజన్‌ను, ఉర్జిత్‌పటేల్‌ను తప్పుకునేలా చేసిన మోడీ సర్కార్ శక్తికాంతదాస్‌ను అలా సాగనంపుతారని అనుకోలేం.

కార్పొరేట్ అనుకూల నిర్ణయాలే ప్రస్తుత ఈ పరిస్థితికి కారణం. నోట్లరద్దు, జీఎస్టీలు ఆర్థికరంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టేసాయి. ఈ విధానాలు చిన్న వ్యాపారులు, అసంఘటిత రంగాలను కుప్పకూల్చాయి.. కనీస వేతన చట్టం అమలుగాక పోవడం, ఉపాధి తగ్గడం, ఉద్యోగాలు పోవడం జరుగుతున్నాయి. కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రుణాలివ్వడం వల్ల బ్యాంకులు దివాళా తీశాయి. ఎల్‌ఐసీ, బీఎస్‌ఎన్‌ఎల్, ఎయిర్ ఇండియాలను అమ్మకానికి పెట్టింది. అందులో భాగంగానే భారత్ పెట్రోలియం సంస్థను అమ్మేయడానికి రేటు కూడా ఖరారు చేసింది. ఆఖరుకు రక్షణ సంస్థలనూ ప్రయివేటీకరించేందుకు సిద్ధమైంది. బొగ్గులోనూ విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. ప్రస్తుత సంక్షోభానికీ, ప్రజల మధ్య అసమానతలు పెరగడానికీ ప్రధాన కారణం ప్రభుత్వరంగాన్ని విస్మరించి ప్రయివేటు పెట్టుబడులకు అనుమతించడమేనన్నది అనుభవం చెవుతున్న సత్యం.

వృాఎద్ధి రేటు ఐదుశాతంగా పడిపోయిందని కేంద్రప్రభుత్వం గతనెలలోనే ప్రకటించింది. అయితే, మందగమన పరిస్థితులు పోయి ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు కోలుకుంటుందన్న దానికి శక్తికాంతదాస్ వద్ద స్పష్టమైన సమాధానం లేదు. సర్కారు సరైన చర్యలు తీసుకుంటే పరిస్థితులు చక్కబడొచ్చంటున్న ఆర్‌బీఐ గవర్నర్ ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలు మంచివేనని చెప్పేందుకు వెనుకాడుతున్నారు. రిజర్వు బ్యాంకు నుంచి అందుకున్న లక్షన్నరకోట్లకు పైగా సొమ్ములో బ్యాంకులకు రూ. 70వేలకోట్లను కేంద్రం కేటాయించింది. నిరర్థక ఆస్తుల ఊబిలోకి జారిపోయిన బ్యాంకులను బయటకు లాగే పేరిట విడతలవారీగా వేలకోట్లు కుమ్మరిస్తున్నది. బ్యాంకుల వద్ద డబ్బు లేకపోవడానికి కారణం పారిశ్రామికవేత్తల్లో కొందరు తీసుకున్న డబ్బును చెల్లించకుండా ఎగ్గొట్టడమే. బ్యాంకులను మోసగించిన వారిపై ఎలాంటి చర్యలూ లేవు. వారి నుంచి వసూళ్లు చేస్తున్నదీ లేదు. మందగమనానికి ప్రజల్లో కొనుగోలుశక్తి లేకపోవడమే ప్రధాన కారణం. విదేశీపెట్టుబడుల కోసం ద్వారాలు తెరవడం, పారిశ్రామికవేత్తలకు ఉద్దీపనలు, రాయితీలు, వడ్డీరేట్లు తగ్గించడం వంటి నిర్ణయాలు తీసుకున్నా ఇవేమీ దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను ఆదుకోలేవన్నది ఆర్థికనిపుణుల విశ్లేషణ.

యాజమాన్యాలను ఆదుకునేందుకు కేంద్రం పెద్దలు హడావుడి పడ్డారే గాని, ఉద్యోగాలు కోల్పోయిన వారికి, నిరుద్యోగులకు సహాయంగా చిటికెన వేలు కదల్చలేదు. ఈ ఉద్దీపన కుబేరులకు తప్ప సామాన్యులకు ఒరగబెట్టిందేమీ లేదు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరించిన విధానాల వల్లనే అసమానతలు పెరిగాయన్నది వాస్తవం. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు, ప్రభుత్వ పెట్టుబడులను ప్రోత్సహించడమే పరిష్కారమార్గమని అమర్త్యసేన్, ప్రభాత్‌పట్నాయక్ లాంటి ఆర్థిక వేత్తలతో పాటు వామపక్షాలూ చెబుతున్నాయి. పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం మేధావుల విజ్ఞప్తులను చెవికెక్కించుకుంటున్నదెక్కడీ.

# మహా మంచిమాట

కులం అడ్డుగోడలు - మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంవుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ''కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ-ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు'' అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ''ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని'' కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలువుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృాఎష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలుపుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్ధాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన 'పాపానికి' ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల పుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.

# ఒకే భాష ఎవరి కోసం..?

*''జన గణ మన అధినాయక జయహే!*
*భారత భాగ్యవిధాతా!*
*పంజాబు సింధు, గుజరాత, మరాఠా*
*ద్రావిడ, ఉత్కళ, వంగ!*
*వింధ్య, హిమాచల, యమునా గంగ*
*ఉచ్ఛల జలధితరంగ!''...*

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంస్కృాఎతిక ముఖచిత్రాన్ని హృాఎద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందదు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంస్కృాఎతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ''ప్రతిజ్ఞ'' చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. ''ఒకే దేశం.. ఒకే భాష'' అంటూ బీజేపీ అధ్యక్షుడు, హౌం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృాఎష్టిస్తున్నది.

''హిందీ దివస్'' సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంస్కృాఎతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని ''భారత యూనియన్''గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు ''ఒకే దేశం ఒకే భాష'' అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృాఎభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంస్కృాఎతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృాఎషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే. 21వ రాజ్యాంగ సవరణ 1967 ద్వారా రాష్ట్రాలకు కల్పించిన భాషాధికారాలకు చెల్లుచీటి రాయడమే. అంతే కాదు.. దేశంలో ప్రతి పౌరుడు తనకు నచ్చిన భాషను ఎంచుకునే హక్కును కల్పించే రాజ్యాంగంలోని 29వ అధికరణాన్ని కూడా ధిక్కరించడమే. ఇంతకు తెగించి కోట్లాది ప్రజల మాతృాఎభాషలను కాలరాసాక ప్రజల అభివ్యక్తికి అసలు అవకాశముంటుందా..!? ఇది ప్రజలను తాము పుట్టిన మట్టికి తమనే పరాయివాళ్లను చేయడం కదా..!? అటువంట ప్పుడు భారతదేశం నా మాతృాఎభూమి అని, బహువిధమైన నాదేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ఎలా చెప్పుకోగలం..!?

అందుకే అమిత్‌షా ప్రకటన పట్ల ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. హిందీయేతర రాష్ట్రాలన్నీ విమర్శలతో విరుచుకుపడుతున్నాయి. ప్రత్యేకించి దక్షిణాది భగ్గుమంది. ఆయా రాష్ట్రాల ప్రజలూ, భాషా సాంస్కృాఎతిక సంస్థల నిరసనలు మిన్నంటాయి. ఆయా రాష్ట్రాల బీజేపీయేతర ముఖ్యమంత్రులందరూ స్పందించారు, ఖండించారు. కానీ తెలుగు నేలమీద ఆ స్థాయి స్పందనలు లేకపోవడం, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ నోరు మెదపకపోవడం విచారకరం.

రాజ్యాంగంలో పేర్కొన్నట్టు ప్రజలు ప్రధానంగా మాట్లాడే 22 అధికార భాషల్లో హిందీ కూడా ఒకటన్న విషయాన్ని మరుగునపెట్టి.. హిందీ ఒక్కటే జాతీయ భాష అన్న అబద్ధాన్ని నెత్తిన పెట్టుకుని ఊరేగజూస్తున్న పరివారానికి అడ్డుకట్ట వేయకపోతే జరుగబోయేది సాంస్కృాఎతిక విధ్వంసమే. అది చరిత్రనే కాదు, భవిష్యత్తునూ మంటగలుపుతుంది. ఇది అమిత్‌షా బృాఎందానికి తెలియనిదేమీ కాదు. తెలిసీ ఎందుకు చేస్తున్నారంటే.. వారికి కావల్సింది కూడా అదే కాబట్టి. మౌలికంగానే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లది భారతీయ సాంస్కృాఎతిక వైవిధ్యానికీ, చారిత్రక నేపథ్యానికీ, భిన్న జాతుల, మతాల సహజీవన సౌభ్రాతృాఎత్వానికీ విరుద్ధమైన భావజాలం. భారత రాజ్యాంగానికీ, దాని లౌకిక స్ఫూర్తికీ వ్యతిరేకమైన రాజకీయ సిద్ధాంతం. కాబట్టి ఆ సిద్ధాంతాల ప్రాతిపదికనే అవి పాలన సాగిస్తున్నాయి. కానీ వాస్తవమేమిటంటే.. వారు ప్రతిపాదిస్తున్న హిందీ, హిందూ, హిందూత్వలకు భిన్నమైనదీ, ఉన్నతమైనదీ, విస్తృాఎతమైనదీ ఈ దేశం.

**ఒర్జినల్ ప్లాట్ డాక్యుమెంట్ పొయింది**

**Document No. 10410/2018**
**పల్లా ప్రమీల W/o శ్రీను (ఖమ్మం వాస్తవ్యులు)**
**24/06/2023న కోదాడ లో**
**బస్టాండ్ నుండి జీరాక్స్ సెంటర్‌కు**
**వెల్తుండగా మార్గ మధ్యలో ఒర్జినల్ ప్లాట్ దస్తా**
**వేజులు పొయినయి దొరికిన వారికి ఈ నెంబర్‌కి**
**9848060430 ఫోన్ చేయగలరు.**

## భారీ వర్షానికి మాల్ బస్టాండ్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి మాల్ బస్టాండ్‌లోకి భారీ వరద నీరు వచ్చి చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారు కానీ వర్షం నీరు బయటకు వెళ్లే దారి లేదు. అదేవిధంగా మాల్ మార్కెట్లో వచ్చే వర్షం నీరు, వ్యర్థాల నీరు సరైన డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో కొబ్బరి బోండాలతో సహా వచ్చి చేరడంతో ఉదయం ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ సెక్రెటరీ, ప్రభుత్వము, ఆర్టీసీ అధికారులు కల్పించుకొని వర్షపునీరు, మురికి నీరు మాల్ బస్టాండులోకి రాకుండా చేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరారు.

## కార్పొరేట్ స్థాయిలో బ్లూమ్ చిల్డ్రన్ స్కూల్

### నర్సరీ నుంచి సెవెంత్ క్లాస్ వరకు






చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ శివారులో బ్లూమ్ చిల్డ్రన్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు కరెస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ ఎండి. మన్సూర్ ఖాన్ తెలిపారు. చక్కటి వాతావరణంలో విశాలమైన స్థలంలో విద్యార్థులకు ఆటపాటలతో, ఐఐటి ఫౌండేషన్, స్కేల్ డెవలప్మెంట్, స్పోకెన్ ఇంగ్లీష్, అనుభవ జ్ఞులైన అధ్యాపకులచే నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. 2024..25 సంవత్సరము అడ్మిషన్లు ప్రారంభమైనట్లు వారు తెలిపారు. మాల్ సమీప గ్రామాల ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగిం చుకోవాలని వారి కోరారు. ప్రతి క్లాస్‌కి డిజిటల్ బోర్డు, ప్రతిరోజు స్పెషల్ క్లాసులు, విద్యార్థులకు అభివృద్ధికి అనుగుణంగా పాఠాలు, విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగడానికి కృషి చేస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు. కాలుష్యరైతమైన వాతావరణంలో స్కూలు ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు. విద్యార్థులకు బస్సు సౌకర్యం కూడా ఏర్పటు చేసినట్లు తెలిపారు. స్కూలు అడ్మిషన్ల గురించి సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9912269691, 91544 69691.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



చండూరు, మేజర్‌న్యూస్ : మున్సిపల్ కేంద్రానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు, మండల హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు గురుస్వామి అలాగే గతంలో వివిధ పార్టీ భాద్యతలు నిర్వర్తించిన చిలుకూరి పరమేష్ బాబు ఆకస్మికంగా మరణించినందున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పార్టీ తరపున కార్యకర్తలు, నాయకులు అందరు కలిసి 70,000 రూపాయలు జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, మున్సిపల్ మరియు మండల అధ్యక్షులు పందుల సత్యం గౌడ్, ముదిగొండ ఆంజనేయులు, సీనియర్ నాయకులు తడకమల్ల శ్రీధర్, భూతరాజు శ్రీహరి, కోమటి ఓంకారం, సముద్రాల వెంకటేశ్వర్లు, బోడ ఆంజనేయులు, దుస్స గణేష్, ఇరిగి ఆంజనేయులు, కటకం నరేష్, చెనగాని శేఖర్, రావిరాల ఓంకారం, భూతరాజు స్వామి, శివర్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## యడవెల్లి రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన డిటిసిఎస్ విజయ శేఖర్



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన రేషన్ దుకాణాన్ని డిటిసిఎస్ విజయ శేఖర్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలం నుంచి రేషన్ డీలర్ పై వస్తున్న ఆరోపణలను, రేషన్ దుకాణంలో ఉన్న స్టాక్ ను పరిశీలించినట్లు వారు తెలిపారు. తదుపరి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు, ఉన్నతాధికారుల పరిశీలనానంతరం తదుపరి వివరాలను వెల్లడించనున్నట్లు వారు తెలిపారు. ఈ తనిఖీలో రేషన్ డీలర్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## సౌమ్య పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లికి చెందిన గుడ్ల సౌమ్య(22) అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా సౌమ్య మృతి దేహానికి సోమవారం ఉదయం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. మే 27వ తేదీన మృతి చెందగా అమెరికా నుండి సౌమ్య మృతదేహన్నీ ఇండియాకు తీసుకరావటం కోసం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృషి చేశారు. కాగా సౌమ్య మృతదేహం ఆదివారం రోజు రాత్రి యాదగిరిపల్లికి చేరుకోగా సోమవారం సౌమ్య మృతదేహానికి బీర్ల ఐలయ్య, పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.



## వడపర్తి కాలు పనులను వెంటనే పూర్తి చేయాలి

### – ఎండి జహంగీర్



భువనగిరి, మేజర్‌న్యూస్ ః వడపర్తి కత్వ నుండి భువనగిరి పెద్ద చెరువుకు వచ్చే నీటి కాలు పనులను యుద్ధప్రాతిపధికన పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేసారు. ఈ సందర్బంగా మాటలాడుతు మండల పరిదిలోని హన్మాపురం గ్రామ పరిదిలోని వరద కాలువ పనులను సిపియం నాయకత్వంలో రైతులతో కలసి పరిశీలించినారు. అనంతరం మాటలాడుతు కాల్వ పనులు వర్షాకాలం వచ్చిన ఇంకా ఎందుకు పూర్తి చేయలేదని అన్నారు. గతంలో పంటలు వేసుకున్న తరువాత కాలు పూడిక పనులు చేస్తే, కాలు వెంట ఉన్న పంటలు దెబ్బతిన్నాయని, వాటికి నేడికి నష్ట పరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తపరిచినారు. కాల్వలో భూములు కోల్పోయిన వారికి నేటికి నష్ట పరిహారం అందలేదని అన్నారు. రైతులు కాల్వ దాటి తమ పంట పోలాలకు పోవాలన్న అనేక ఇబ్బందులు పడుతున్నారని, 14 చోట్ల బ్రిడ్జీలు నిర్మించాలని అన్నారు. ఈ వారంలో పనులు కంప్లీట్ చేయక పోతే రైతులతో కలసి ఉద్యమాలను చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కమీటి సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, ఎల్లయ్య రైతులు సంజీవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, అంజిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## సమస్యలపై నిత్యం పోరాడే వ్యక్తి పోతంశెట్టి

### – కూర వెంకటేష్



భువనగిరి మేజర్‌న్యూస్ఃతన బాల్య జీవితం నుండి నేటి వరకు ప్రజా సమస్యలపైన పోరాడుతున్న నేడు భువనగిరి మున్సిపాల్ చైర్మన్‌గా విధులను నిర్వహిస్తున్న ప్రజా నాయకుడు పోతంశెట్టి వెంకన్న జన్మదినం సందర్బంగా భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేష్ ఆద్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెల్పారు. ఈ సందర్బంగా కూర వెంకటేష్ మాటలాడుతు ప్రజా నాయకుడు అంటే పోతంశెట్టి, వెంకన్న అంటే ప్రజా నాయకుడు అని అన్నారు. ఇప్పటికే ఎన్నో పదవులను అందుకుని, తన జీవితంనే ప్రజలకు అర్పించిన నాయకుడు అని కొనియాడినారు. రైతు బిడ్డగా, విద్యార్ధిగా, ప్రజా నాయకుడిగా అలుపెరగని నాయకుడిగా, కాంగ్రేస్ వాధిగా సేవలు అందిస్తున్న మనస్సున్న మహరాజు అని తెల్పారు. రాబోవు రోజులలో మరిన్ని ఉన్నత పదవులను అందుకోవాలని, భగవంతుడు నిండు నూరెళ్ళు దీవించాలని కోరారు. ఈ జన్మదిన వేడుకలలో పలువురు సీనియర్ కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గోన్నారు.

# ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : వీటి కాలనీలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఆర్థిక శాఖ మాత్యులు, తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను, ఘనంగా నిర్వహించారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి బిఆర్ఎస్ నల్గొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్, రామచంద్రనాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లికార్జున్ రెడ్డితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బక్క పిచ్చయ్య, సింగం రామ్మోహన్, జమాల్ ఖాద్రి, సింగిల్ విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి ధోటి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, నల్గొండ కనగల్ మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకటరెడ్డి, అయితగోని యాదయ్య, లోడంగి గోవర్ధన్, సయ్యద్ జాఫర్, కందుల లక్ష్మయ్య, వీరాచారి, పేర్ల అశోక్, సూర మహేష్ పెటిక యాదయ్య, గంజి రాజేందర్ వీరమళ్ళ భాస్కర్, యాట జయప్రద రెడ్డి, కొప్పోలు విమలమ్మ, కొండ్ర స్వరూప, మర్రి రేణుక, కంచర్ల విజయ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో 12 స్థానాలలో హస్తందే హవా

## – చామల కిరణ్ కుమార్‌రెడ్డి

భువనగిరి, మేజర్‌న్యూస్ఃనేడు జరుగుతున్న ఎన్నికల ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో 12 ఎంపి స్థానాలను కైవస చేసుకోబోతున్నామని భువనగిరి ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి విలేఖర్ల సమావేశంలో ఆశాభావం తెల్పారు. భువనగిరి పార్లమెంట్ స్థానంను మోజార్టీ ఓట్లతో గెలవబోతున్నామని తెల్పారు. ఈ సందర్భంగా మాటలాడుతు 7 నియోజక వర్గాలలో 6 నియోజక వర్గాలలో కాంగ్రేస్ ఎమ్మెల్యేలు చాలా కష్టపడినారని, బూతు స్థాయి నుండి నాయకులు, కార్యకర్తలు ఒక ప్రణాళిక ప్రకారం పని చేసారని తెల్పారు. మరి ముఖ్యమంగా మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన భుజస్కాందాలపైన వేసుకుని తన గెలుపుగా పని చేసారని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి యుహత్మకంగా పని చేసారని తెల్పారు. మరి ముఖ్యమంగా ఓటర్లు సైలెంట్ ఓటుతో తన గెలుపుకు సహకరించారని తెల్పారు. మరి ముఖ్యంగా జర్నలిస్టులు తన గెలుపుకు ఎంతగానో సహకారం అందించారని అన్నారు. దాని ఫలితమే భువనగిరి కోటపై కాంగ్రేస్ జెండా రెపరెపలాడుతుందని అన్నారు. దేశంలో ఇండియా కూటమీ అధికారంలోకి వస్తుందని తెల్పారు. బిజెపిని నమ్మే స్దితిలో ప్రజలు లేరని అన్నారు. తన గెలుపు ఖాయం అయినదని, అందుకు కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీకి సిద్దంగా ఉండాలని, నిరంతరం తాను ప్రజల వెంట ఉంటానని, భువనగిరి పార్లమెంట్‌ను అన్ని విధాలుగా కేంద్రం నిధులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో అబివృద్ది చేస్తానని తెల్పారు. ఈ కార్యక్రమములో మున్సిపాల్ చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు, టిపిసిసి ప్రదాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, సేవాదళ్ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజు, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్, మండల కాంగ్రేస్ ఉపాధ్యక్షులు చుక్క స్వామి, హీరేకార్ శ్రీనివాస్, బాలయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.



## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో


# ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు పంపిణీ



నడిగూడేం, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సంధర్బంగా నడిగూడేం మండల కేంద్రం లో బీఆర్ఎస్ గ్రామ శాఖ ,ఆద్వర్యంలో మాజీ ఎమ్మేల్యే, బీఆర్ఎస్ ఇంచార్జీ బొల్లం మల్లయ్య ఆదేశాల మేరకు ప్రభుత్వ వైద్యశాల లో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేసారు. ఈకార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు బొల్లం శ్రీను, దున్న రవి, ప్రవీణ్, మహ్మద్ రఫీ, తంగెళ్ళలింగయ్య, చారాల వెంకన్న సైదులు ఉన్నారు.

# ఎండిన చెట్ల కొమ్మలతో పొంచి ఉన్న ప్రమాదం

## ఎండిన కొమ్మల తొలగింపులో అధికారుల నిర్లక్ష్యం



నడిగూడేం, మేజర్‌న్యూస్: మండల కేంద్రం సరిహద్దు గ్రామం నడిగూడేం నుండి ఖమ్మం జిల్లా నాయకన్ గూడేం వరకు ప్రధాన రహాదారి వెంట ఉన్న కొన్ని పెద్ద వృక్షాల పెద్ద పెద్ద కొమ్మలు ఎండి పోయి మరింత ప్రమాద కరంగా మారాయి. రహాదారి వెంట నిత్యం జనం ప్రయాణం చేస్తున్నారు. ప్రస్థుతం గాలి దుమారులు రాత్రి పగలు తేడా లేకుండా వీస్తున్నాయి. ఈ నైపధ్యంలో ఎండిన కొమ్మలు విరిగి జనం పై పడే ప్రమాదం ఉంది. ఈ విషయం పై సంభందిత శాఖ ఆధికారులకు విషయం వెల్లడించిన కొమ్మలు తొలగించే చర్యలు చేపట్టడం లేదు. చెట్ల కొమ్మలు విరిగితే ప్రాణ నష్టం జరగడం ఖాయం. ఇప్పటికైన అధికారులు పొంచి ఉన్న ప్రమాదం గుర్తించి ప్రాణ నష్టం జరుగ కుండా చర్యలు తీసుకోవాలని మేజర్‌న్యూస్ హెచ్చరిస్తుంది.

# ఇందిరా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ

మునగాల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ముకుందాపురం ఇందిరా వృద్ధాశ్రమంలో పందిరి పౌండేషన్ ఆధ్వర్యంలో నకిరికంటి సత్య కిరణ్‌అర్చన (లండన్) దంపతుల కుమారుడు అగస్త్య జన్మదినం సంధ ర్భంగా వృద్దులకు పండ్లు, అల్పహారం పంపిణీ చేసారు. ఈ సంధర్బంగా ఆశ్రమ నిర్మాహకులు నాగిరెడ్డి విజయమ్మ పందిరి ఫౌండేషన్‌ను, దాతలను అభినందించారు. ఈ సంధర్బంగా అగస్త్య కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారులు ఎస్ఎస్ రావు, ఆశ్రమ సిబ్బంది జ్యోతి, రాధా ఉన్నారు.



# రెండు లక్షల మెజార్టీతో చామల గెలుపు ఖాయం

## కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ ర్యాలీకి సిద్ధంగా ఉండాలి

## వెన్నమనేని రవీందర్ రావు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి రెండు లక్షల పైచిలుకు భారీ మెజార్టీతో గెలుస్తారని నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు అన్నారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారధ్యంలో మునుగోడు నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ వస్తుందని వెన్నమనేని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ వెన్నంటే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిక మెజార్టీ ఎంపీ సీట్లను సాధిస్తుందన్నారు. మునుగోడు అభివృద్ధి మరింత పరుగులు తీయాలంటే రాజగోపాల్ రెడ్డి తోటే సాధ్యమవుతుందని ఆయన వెల్లడించారు. ప్రతిపక్ష పార్టీలు చేసే ఘరానా మోసాలను ప్రజలు గ్రహిస్తున్నారని త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ సత్తా చాటనుందన్నారు. నేడు వెలువడే ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థి మెజార్టీ సాధిస్తాడని మండలంలో కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవలకు సిద్ధంగా ఉండాలని వెన్నమనేని పిలుపునిచ్చారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారుడుకి ఘన నివాళులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్లు గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీజేపీ బిసి మోర్చా రాష్ట్ర నాయకులు కురెళ్ళ వెంకట ఉదయకృష్ణ చార్యులు ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ సోమవారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అయన మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పోగుల ప్రకాష్, బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటోజు వెంకటాచారి, బీజేపీ జిల్లా నాయకులు వేదాంతం గోపీనాథ్, మాజీ మండల అధ్యక్షుడు బొడిగ అశోక్, కాంగ్రెస్ నాయకుడు సాగర్ల లింగస్వామి మాదగోని నరేందర్, పందుల రాజేష్, మాజీ సర్పంచ్ ఐతగొని బుచ్చయ్య, వరికుప్పల సురేష్, నరేష్ చారి, అశోక్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అభినందన



కోదాడ, మేజర్‌న్యూస్ : అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఆస్క) ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష కోసం శిక్షణ పొందిన విద్యార్థులు ఫలితాల్లో విజయం సాధించారు. నూనె మణిదీప్ 29వ ర్యాంక్, గంధం స్రవంతి 617 ర్యాంక్, కొంగ భవ్యశ్రీ 1011 ర్యాంక్, గంజి రూపశఅరీ 1529 ర్యాంకుతో పాటు పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. విజేతలను ఆస్క అధ్యక్షురాలు బల్లూరి స్నేహ దుర్గయ్య అభినందించారు. మాతంగి ప్రభాకర్ రావు, అమరబోయిన వెంకటరత్నం, చేకూరి రమేష్, గందం బుచ్చారావు, చెరుకుపల్లి కిరణ్, కె శ్రీకాంత్, గందం పండరిబాబు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియకు 632 మంది సిబ్బంది కేటాయింపు

- రెండో విడత ర్యాండ మైజేషన్ పూర్తి
- ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 03)ః నేడు జరుగనున్న మల్కాజి గిరి పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి 632 మంది సిబ్బందిని నియమించినట్లు జిల్లా కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌతం పోట్రూ అన్నారు.సోమవారం ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ సిబ్బందికి సంబంధించి రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను సాధారణ ఎన్నికల పరిశీలకులు డాక్టర్: ఎం ఎస్ ప్రియాంక శుక్లా, దిలీప్ ధ్యాన్ దేవ్,నిరంకర్ సింగ్, మన్ జూర్ అహ్మద్ ఖాద్రి,జిల్లా ఎన్నికల అధికారి గౌతం పర్యవేక్షణలో ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు.

జిల్లా కలెక్టరేట్‌లోని వి. సి హాల్‌లో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గనికి సంబందించి ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఏన్ఐసి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ అన్ లైన్ లో కౌంటింగ్ సిబ్బందికి సంబంధించిన రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... మేడ్చల్, మల్కాజ్గిరి, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి, ఉప్పల్, ఎల్ బి నగర్,కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం టేబుల్స్ 158, కౌంటింగ్ సూపర్ వైజర్ 158, కౌంటింగ్ అసిస్టెంట్స్ 158, మైక్రోఅబ్జర్వర్స్ 158, ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతం తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డి ఈఓ విజయ కుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ ధరలకు విత్తనాలు అమ్మాలి

- పత్తి విత్తనాల కొరత రానివ్వదు
- ఫర్టిలైజర్ పరిశీలించిన తాండూర్ డివిజన్ ఏడిఏ రుద్రమూర్తి



విత్తనాలను పరిశీలిస్తున్న తాండూర్ డివిజన్ ఏడిఏ రుద్రమూర్తి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 03)ః
తాండూర్ ప్రాంతంలో పత్తి విత్తనాల కొరత రాణి వద్దని, ఎమ్మార్పీ ధరలకే విత్తనాలను ఎరువులను, రైతులకు అమ్మాలని వ్యవసాయ శాఖ తాండూర్ డివిజన్ ఏడిఏ రుద్రమూర్తి పేర్కొన్నారు తాండూరు పట్టణంలోని, రాజు సేల్స్ రవిరాజ్,నందిని,కావేరి, హనుమాన్ మన గ్రోమోర్, అన్నదాత ఫర్టిలైజర్, పెస్టిసైడ్ దుకాణాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు అదేవిధంగా ఎమ్మార్పీ ధరలకే విత్తనాలను విక్రయించాలని సూచించారు తాండూరు డివిజన్ పరిధిలోని యాలాల్ బషీరాబాద్ పెదేమోల్ తాండూర్ తాండూర్ మండల పరిధిలో, 44000 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు, ఇందుకు సంబంధించిన ఒక్క లక్ష12,000 పత్తి విత్తనాలు ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు ఫర్టిలైజర్, పెస్టిసైడ్ డీలరు రైతులకు నకిలీ విత్తనాలను అమ్మ వద్దని హెచ్చరించారు రైతులకు లూజు విత్తనాలు అమ్మిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారి యొక్క లైసెన్సులను రద్దు చేయడానికి ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తామని పేర్కొన్నారు.

# వర్షాకాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ మేయర్ కుర్రశివకుమార్ గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ కుర్రశివకుమార్ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 03)ః వర్షా కాలం నేపథ్యంలో బల్దియా పరిధిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తతతో, సమన్వయంతో సేవలందించాలని పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ సూచించారు. మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాలులో మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్తో కలిసి పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్, విద్యుత్, జలమండలి, రెవెన్యూ శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. వర్షా కాలం ముంచుకొస్తూ వానలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా, దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలన్నారు. వర్షపు నీరు సాఫీగా వెళ్ళేందుకు మ్యాన్ హోల్స్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని అధికారులకు సూచిస్తూ ఇందుకు కార్పొరేటర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కోరారు. వర్షాలు, ఈదురు గాలులతో కరెంట్ సరఫరాలో అంతరాయం లేకుండా అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా తాగు నీరు రోజు విడిచి రోజు సరఫరా అయ్యేలా అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. వీటితో పాటు భారీ వ్యయంతో చేపట్టిన ఎస్ఎన్డీపీ స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు, పీర్జాదిగూడ-పర్వతాపూర్ రహదారి విస్తరణ పనుల మందగమనంపై కార్పొరేటర్లు ఆందోళన వ్యక్తం చేయగా త్వరలో పనులు కొనసాగి పూర్తయ్యే విధంగా కృషి చేస్తానని డిప్యూటీ మేయర్ తెలిపారు.



# తెలంగాణ దశాబ్ది ఉత్సాహాల్లో భాగంగా అన్నదానం విశేషం

- మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 03): తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో అనాధలకు అన్నదాన విశేష కార్యక్రమాన్ని నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో మాతృదేవోభవ అనాధ ఆశ్రమం అనాధలకు తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సాహాల్లో భాగంగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి అభాగ్యులకు తన చేతుల మీదుగా అన్నాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తనిఖీలు ఇలా.. చర్యలు ఎలానో...

- ఎరువులు, విత్తనాల షాపుల్లో మొక్కుబడిగా తనిఖీలు
- ప్రభుత్వ ఆదేశాలు ఏ మెరకు అమలు అవుతాయో చూడల్సిందే
- డీలర్ల కనుసైగలోనే అధికారుల తనిఖీలు షూరు
- నకిలి విత్తనాలను ఏమెరకు అరికట్టేనో..
- సీజన్ వచ్చినప్పుడే హడావుడి.. మిగత సమయల్లో కనుమరుగు
- ఇది వ్యవసాయ శాఖ అధికారుల తీరు..



శుక్రవారం తనిఖీలు చేస్తున్న రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు



సోమవారం తనిఖీలు చేస్తున్న పోలీస్, వ్యవసాయ అధికారులు

కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూన్ 3) : వ్యవసాయ సీజన్ వచ్చినప్పుడే అధికారులు హడావుడి చేసి పర్టిలైజర్ దుఖణాలను తనిఖీ చేస్తున్నారే తప్ప మిగతా సమయాలలో కన్పించకుండా పోతున్నారు. మండల వ్యవసాయ శాఖ పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు బృందాలుగా ఏర్పడి దుకణాలలో తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి చేతులు దులుపుకుంటున్నారే తప్ప పూర్తి స్థాయిలో ఎక్కడ చర్యలు తీసుకోకపోవడం లేదని మండల రైతులు ఆరోపిస్తున్నారు. డీలర్ల కనుసైగలోనే ఎరువులు, విత్తనాల దుకణాలను మొక్కుబడిగా తనిఖీలు చేస్తున్నారే తప్ప పూర్తి స్థాయిలోపరిశీలించడం లేదని ఆరోపనలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఒక వైపు కరీఫ్ సీజన్ ముంచుకొస్తుంటే అధికారులు హడావుడి గా తనిఖీ చేస్తున్నారే తప్ప నకిలి విత్తనాలు, ఎరువులను నియంత్రిం చడంలో మాత్రం పూర్తిగా విఫలమవుతున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు డీలర్లు విక్రయిస్తుంటే అధికా రులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నదాతలు వాపోతున్నారు. తనిఖీల సమయం లోనే అధికారులు కన్పిస్తునారనే తప్ప మిగతా సమయాలలో మాత్రం అటు వైపు కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనల నేపథ్యంలో అధిక ధరలకు డీలర్లు క్రయ విక్రయాల చేస్తుంటే అధికారులు మాత్రం బిల్లులు కావాలని చెప్పడం విడ్డురంగా ఉందని అన్నదాతలు అంటున్నా రు. ఎరువులు విత్తనాల విషయంలో అన్నదాతలకు అవగాహన కల్పించాల్సిన అధికారులు తనిఖీల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప దాంతో ఎలాంటి లాభం చేకురడం లేదని స్పష్టంగా తెలుస్తుందని అంటున్నారు. డీలర్లు ప్రభుత్వం గుర్తించిన కంపేనీల విత్తనాలను చూపించి దోడ్డి దారిన నకిలి విత్తనాలను విక్రయిస్తుంటే అధికారులు మాత్రం తమకేమి తెలియదంటూ చేతులు దులుపుకోవడంలో అంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ వ్యవసాయ అధికా రులు అన్నదాతల పక్షాన నిలబడి విత్తనాలు ఎరువులు సకాలంలో నాణ్యమైనవి ఇప్పిస్తే తమకు మేలు చేసినవారు అవుతారే తప్ప ఇలా తనికి చేస్తే తమకేమి ప్రయోజనం ఉంటుందో చెప్పాలని పేర్కోంటున్నారు. అధికారులు తనిఖీల్లో ప్రభుత్వం నిర్ణయించిన కంపెనీల విత్తనాలు మాత్రమే అందుబాటులో పెట్టి తీరా కాలం వచ్చే సరికి డీలర్లు అనుకున్న విత్తనాలనే ఇస్తుండడం సర్వ సాధారణమే అయ్యిందని అన్నదాతలు అంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం.. డీలర్లకు వరంగా మారడంతో అన్నదాతలకు మాత్రం శాపంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు డీలర్ల కనుసైగలో కాకుండా రైతుల పక్షాన నిలబడి తనిఖీలు చేస్తే నాణ్యమైన ఎరువులు, విత్తనాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇది రోడ్డా ...చెరువా...

**-ఫతేపూర్ ఫ్లైఓవర్ వద్ద చెరువును తలపిస్తున్న రోడ్డు....**
**- రోడ్డు గుంతలమయం అయిన పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు....**
**- ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిది...?**




శంకర్పల్లి మేజర్ న్యూస్( జూన్ 3)శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ ఫ్లైఓవర్ వద్ద రోడ్డు గుంతల మయంగా ఏర్పడింది. రోడ్డు గుంతలు కావడంతో వర్షాలు పడినప్పుడు అందులో నీళ్లు నిండి చెరువుల ఏర్పడుతుంది. రోడ్డు పూర్తిగా పాడవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నిసార్లు ప్రమాదాలు జరిగిన ఆర్ అండ్ బి అధికారులు మాత్రం రోడ్డు మరమ్మత్తుల పట్ల నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారు. ప్రతినిత్యం వర్షాలు పడినప్పుడు ప్రయాణికులు ఎంత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆర్ అండ్ బి అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వివరిస్తున్నారు. ఇది అధికారుల లోపమా...... ప్రభుత్వం నిర్లక్ష్యమా? గతంలో కూడా ఇక్కడ ఎన్నో ప్రమాదాలు జరిగిన అధికారులు ఎందుకు మొద్దు నిద్ర వేయడం లేదని ప్రజలు ఆగ్రహం



వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
రోడ్డు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి..... మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్.....ఫతేపూర్ బ్రిడ్జ్ వద్ద గుంతలుగా ఏర్పడిన రోడ్డును వెంటనే ఆర్ అండ్ బి అధికారులు మరమ్మతులు చేయాలని చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. గతంలో ఇక్కడ ప్రమాదాలు కూడా జరగాయని, తాము ఎన్నిసార్లు ఆర్ అండ్ బి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని అన్నారు. అసలు ఆర్ అండ్ బి అధికారులు విధులు నిర్వహిస్తున్నారా... లేదా అని ఆమె ప్రశ్నించారు. శంకర్పల్లి చౌరస్తా నుండి ఫతేపూర్ బ్రిడ్జి వరకు రోడ్డు కూడా వెంటనే పనులు ప్రారంభించాలని ఆమె అన్నారు.ప్రమాదాలు జరగకుండా అధికారులు వెంటనే రోడ్డు మరమత్తులు చేయాలి బిజెపి పార్టీ మున్సిపల్ ఇన్చార్జి వాసుదేవ్ఆర్ అండ్ బి అధికారులు ప్రజలు ప్రమాదాలకు గురవకుండా వెంటనే మరమ్మతులు కొనసాగించాలని బిజెపి పార్టీ మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ అన్నారు. గతంలో ఇక్కడ ప్రమాదాలు కూడా జరగాయని, అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇలాంటివి జరుగుతున్నాయని అన్నారు. శంకర్పల్లి చౌరస్తా నుండి ఫతేపూర్ బ్రిడ్జ్ వరకు శిలాఫలకం వేసి నాలుగు సంవత్సరాలు అయినా రోడ్డు మాత్రం ప్రారంభించడం లేదని తెలిపారు.

# స్పీకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన బంగ్లా యాదయ్య గౌడ్



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 03)ః
దోమ మండల కేంద్రానికి చెందిన మాజీ వైస్ ఎంపిపి బంగ్లా యాదయ్య గౌడ్ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలసి పుష్పగుచ్చం ఇచ్చి ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మీా సేవలు వికారాబాద్ జిల్లాలో మరువలేనివి అన్నారు. ఇలాగే మరిన్ని సేవలు జిల్లా ప్రజలకు అందించాలని అన్నారు.

# అధునాతన 'మెన్ ఆఫ్ ప్లాటినం'



హైదరాబాద్, మేజర్ న్యూస్ క్రికెట్ సీజన్ ప్రారంభమైంది. యువతీ యువకులు ఇక ఆ ఫీవర్లోనే ఉంటారు. ఇష్టమైన జట్టుని, ఇష్టమైన ఆటగాడిని సపోర్ట్ చేస్తూ ఆనందిస్తారు. ఇలా ఇష్టమైన జట్టును ఉత్సాహపరుస్తున్నప్పుడు.. 'మెన్ ఆఫ్ ప్లాటినం'తో మీ గేమ్ డే రూపాన్ని అప్‌గ్రేడ్ చేయండి. ప్రపంచంలో అత్యంత విలువైన, అరుదైన లోహాలలో ఇది ఒకటి. ఇది నిజంగా ఎవరికైనా ప్రత్యేకమైన ఎంపిక అవుతుంది.మీరు గ్యాలరీలోని స్టాండ్ నుంచి ఉత్సాహంగా మాట్లాడుతున్నా.. స్నేహితులతో కలిసి గేమ్‌ని వీక్షించినా.. మీ సమీపంలోని స్పోర్ట్స్ బార్‌లో మ్యాచ్‌ని స్క్రీనింగ్‌లో చూసినా.. ప్లాటినం ఆభరణాలు అధునాతనతను అందిస్తాయి. చైన్‌లు, బోల్డ్ రిస్ట్‌వేర్ నుంచి రింగ్‌ల వరకు, ప్లాటినం జ్యువెలరీ మీ రూపాన్ని ఆధునిక సొగసుతో, తక్కువ ఆకర్షణతో నిలబెడతాయి.మెన్ ఆఫ్ ప్లాటినం తాజా సేకరణ పురుషుల ఆభరణాలలో ట్రెండ్ కు అనుగుణంగా నెక్‌వేర్, రిస్ట్‌వేర్, రింగ్‌లలో వివిధ రకాలను అందిస్తుంది. 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినంతో రూపొందించబడింది. ప్రతి డిజైన్ వివిధ రకాల డ్రెస్సులతో జత చేయవచ్చు. ప్లాటినం స్వాభావిక లక్షణాలకు అనుగుణంగా, సేకరణలో క్లీన్, బోల్డ్ లైన్‌లు, చిహ్నాలు, అలంకారాలతో ఏరోడైనమిక్ అంశాలు ఉన్నాయి.

ప్లాటినం సహజమైన తెలుపు రంగు ఏ వస్త్రధారణకు అయినా సరిపోతుంది. ఈ ఆభరణాలు ధరించడం అంటే గేమ్ రోజున క్రికెట్ పట్ల మీకున్న అభిరుచిని, శైలిని ప్రతిబింబిస్తూ ఉంటుంది. 'మెన్ ఆఫ్ ప్లాటినం' తాజా సేకరణ దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ జ్యువెలరీ రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉంది. ఈ క్రికెట్ సీజన్‌లో మీకు ఇష్టమైన జట్టు కోసం మీరు ఉత్సాహపరిచేటప్పుడు కచ్చితంగా మిమ్మల్ని ప్రత్యేకంగా నిలబెట్టే కొన్ని ఉన్నాయి.

అధునాతన ప్లాటినం రిస్ట్‌వేర్

మెన్ ఆఫ్ ప్లాటినంతో మీ గేమ్-డేను ప్రత్యేకంగా చేసుకోండి. ప్లాటినం రిస్ట్‌వేర్ మీ స్టైల్‌ను ఎలివేట్ చేస్తుంది. ఇది ఆధునిక సొగసును ఆకర్షణీయమైన శ్రేణిని కలిగి ఉంటుంది. ఇది బోల్డ్, ఆకర్షణ, సొగసైన కఫ్ బ్రాస్‌లెట్‌లు, అధునాతనతను ప్రతిబింబించే చైన్-లింక్డ్ బ్రాస్‌లెట్‌లు, ప్రత్యేక డిజైన్‌లు, ఆకర్షణీయమైన అలంకరణలతో అలంకరించబడిన కడాస్ ఉన్నాయి.

అధునిక ప్లాటినం చైన్స్ ఈ అద్భుతమైన మెన్ ఆఫ్ ప్లాటినం సేకరణ.. ప్లాటినం చెయిన్‌లు బోల్డ్‌గా ఉన్నాయి. క్లీన్ లైన్‌లతో కూడిన మినిమలిస్ట్ చైన్‌ను ఎంచుకున్నా, రోజ్ గోల్డ్ సూచనలు ఉన్న రెండు-టోన్‌ల ఉన్న దానిని ఎంచుకున్నా, ఈ చైన్‌లను మీ జెర్సీలు, పోలో టీలు, డెనిమ్‌లతో ధరించండి. మ్యాచ్ డే ఫ్యాషన్ గేమ్‌కు వెళ్లడం ఖాయం.ప్లాటినం రింగ్స్ - ప్రెసిషన్ క్రాఫ్టెడ్

మెన్ ఆఫ్ ప్లాటినం తాజా సేకరణతో అద్భుతంగా రూపొందించిన రింగ్‌లు ఎంతో స్టైల్ గా ఉంటాయి. ఈ రింగ్స్ ప్రత్యేక వ్యక్తిత్వానికి సరిపోయే విధంగా ఉంటాయి. అందరిని ఆకర్షించే భారీ రింగ్‌లు కలవు. కచ్చితమైన నైపుణ్యంతో అలంకరించిన సిగ్నెట్ రింగ్‌ల క్లాసిక్ సొబగులను ఎంచుకోండి.

విభిన్నంగా ఉండటానికి ధైర్యం చేసే వారి కోసం రంగుల ఎనామెల్‌తో కూడిన రింగ్‌లు కూడా ఉన్నాయి. ఇవి మీ రూపానికి రంగుల పాప్, అవాంట్-గార్డ్ స్టైల్ టచ్‌ను అందిస్తుంది. ఇష్టమైన జట్టు జెర్సీకి సరిపోయే రంగుల రింగ్‌ని ఎంచుకోవడం ద్వారా ఐపీఎల్ గేమ్-డే ఫ్యాషన్‌ను తదుపరి స్థాయికి తీసుకెళ్లండి. మెన్ ఆఫ్ ప్లాటినం రింగ్ కలెక్షన్‌తో.. మీరు ఉత్సాహంగా ఉన్నా, స్నేహితులతో వేడుకలు జరుపుకుంటున్నా మీ వ్యక్తిత్వాన్ని అప్రయత్నంగా వ్యక్తపరచవచ్చు.దయచేసి మరింత సమాచారం కోసం సందర్శించండి https://menofplatinum.com/

ప్లాటినమ్ గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) గురించి

ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) అనేది గ్లోబల్ ప్లాటినం ఆభరణాల మార్కెట్‌ను ప్లాటినమ్‌కు కొత్త డిమాండ్ మూలంగా అభివృద్ధి చేయాలనే దృష్టితో మార్కెటింగ్ సంస్థ. ఇది 1975లో చైనా, భారతదేశం, జపాన్, యూఎస్‌ఏ నాలుగు కీలకమైన ఆభరణాల మార్కెట్‌లలో వినియోగదారులు, వాణిజ్య ముఖ కార్యక్రమాల ద్వారా ప్రపంచ ప్లాటినం ఆభరణాల మార్కెట్‌ను పెంచడానికి అంకితమైన ప్రత్యేక బృందాలతో రూపొందించబడింది. అప్పటి నుంచి ఆభరణాల అభివృద్ధి ఫలితాలను అందించడంలో బలమైన ట్రాక్ రికార్డ్‌ను ప్రదర్శించింది. వివిధ కార్యక్రమాల ద్వారా, నేరుగా వినియోగదారులకు, ఆభరణాల రిటైలర్లు, తయారీదారుల సహకారంతో పీజీఐ మొదట ఆభరణాలలో ప్లాటినం కోసం అవకాశాలను గుర్తించడం ద్వారా వినియోగదారుల ఔన్స్ డిమాండ్‌ను సృష్టిస్తుంది, ఆపై వాటిని భాగస్వాములతో అభివృద్ధి చేస్తుంది. ఇది ఆభరణాలలో ప్లాటినం పట్ల శాశ్వతమైన నిబద్ధతను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. పీజీఐ వినియోగదారుల మార్కెటింగ్ విద్యా కార్యక్రమాలు చక్కటి ఆభరణాలకు విలువైన మెటల్‌గా ప్లాటినం ప్రత్యేక లక్షణాల పట్ల అవగాహన, ప్రశంసలను పెంపొందించడంపై దృష్టి సారించాయి. చైనా, జపాన్‌లోని నాలుగు ప్రధాన ప్లాటినం ఆభరణాల మార్కెట్‌లలో విస్తృతమైన మార్కెటింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సహకార భాగస్వాములతో ప్రపంచవ్యాప్తంగా పీజీఐ పనిచేస్తుంది. యూఎస్‌ఏ, భారతదేశం ఈ మార్కెట్లు వ్యూహాత్మక ప్రణాళిక, మార్కెటింగ్, రిటైల్, డిజైన్, వ్యాపార అభివృద్ధిలో నిపుణులతో సిబ్బందిని కలిగి ఉంటాయి.పీజీఐకి దక్షిణాఫ్రికాలోని ప్రముఖ ప్లాటినం నిర్మాతలు, ఆభరణాల పరిశ్రమతో సహ నిధుల కార్యక్రమాల ద్వారా నిధులు సమకూరుస్తారు.స్వచ్ఛత హామీ కార్యక్రమం పీజీఐ తన ప్రోగ్రామ్ కింద ప్లాటినం స్వచ్ఛతను నిర్ధారించడానికి ఒక బలమైన ఆడిట్ ప్రోగ్రామ్‌ను అమలు చేయడానికి టీయూవీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కలిగి ఉంది. టీయూవీ దేశం మొట్టమొదటి ధృవీకరణ సంస్థలలో ఒకటి. భారతదేశంలో నాణ్యత విప్లవంతో దగ్గరి సంబంధం కలిగి ఉంది. ప్లాటినమ్ గిల్డ్ ఇండియా నాణ్యత హామీ కార్యక్రమం కింద, ప్రతి ఒక్క ఆభరణం 95 శాతం వరకు స్వచ్ఛతను కలిగి ఉంటుంది.

# పాంబండ రామలింగేశ్వర సన్నిధిలో పరిగి సివిల్ కోర్టు న్యాయమూర్తి



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సివిల్ కోర్టు న్యాయమూర్తి శిల్ప

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 03)ః
కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులో కొలువైన పవిత్రపుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామిని పరిగి సివిల్ కోర్టు న్యాయమూర్తి శిల్ప కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆహ్లాదకరమైన వాతావరణంలో రామలింగేశ్వర్ ని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాడుశర్మ, తదితరులు పాల్గొన్నారు.

# ల్యాప్ టాప్‌లు, సెల్ ఫోన్లు చోరీ

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 03) : ఓ ప్రైవేట్ హాస్టల్ లోకి గుర్తుతెలియని దొంగలు చొరబడి 6 ల్యాప్ టాప్‌లు, 2 సెల్ ఫోన్‌లను ఎత్తుకెళ్లిన ఘటన పోచారం ఐటి కారిడార్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిదింది. పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన ప్రకారం..పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్‌లోని అలేఖ్య బాలుర హాస్టల్‌లో శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన యు.హరిష్ రెడ్డి, టి.సాయికిరణ్, పి.రవీంద్ర నాయక్, పి.విష్ణువర్ధన్, ఇన్ఫోసిస్ ఉద్యోగి పి.మారుతీలు ఉంటున్నారు. గత నెల 30న రాత్రి 11 గంటల సమయంలో చదువుకున్న తర్వాత ల్యాబ్ టాప్‌లు, సెల్ ఫోన్‌లను పక్కన పెట్టి డోర్ దగ్గరికి వేసి పడుకున్నారు. ఉదయం లేచి చూసేసరికి 6 ల్యాప్ టాపులు, 2 సెల్ ఫోన్లు కనిపించలేదు. చుట్టుపక్కల వారిని, తెలిసిన వారి వద్ద ఆరా తీసిన ఆచూకి లభించపోవడంతో పోచారం ఐటీసీ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# నల్గొండ బైపాస్ ప్లాన్ 3ప్రకారం నిర్మించాలి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలో నడిమధ్య నుండి కాకుండా జాతీయ రహదారి 565 బైపాస్ రోడ్డు ఆప్షన్ ఒకటి లేదా రెండు ప్రకారం నిర్మాణం ద్వారానే పట్టణ అభివృద్ధికి ఉపయోగపడు తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం అన్నారు. సోమవారం దొడ్డి కొమురయ్య భవన్లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విలేక రుల సమావేశంలో వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణానికి 565 రహదారి బైపాస్ రోడ్డు మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ హైవేస్ ఆర్ అండ్ బి వారి ప్రతిపాదనలు ఒకటి, రెండు, మూడు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది తక్కువ నష్టం జరుగుతూ ఎక్కువ ప్రయోజనాలు కలిగే ఒకటి, రెండు ఆప్షన్ ప్రతిపాదనలను పంప కుండా పేద మధ్యతరగతి ప్రజల నివాసాల ఇండ్లు, ప్లాట్లు నష్టం జరిగే మూడవ ప్రతిపాదన పంపడం సరైనది కాదని సిపిఎం అభిప్రాయప డుతుందని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ దారులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పైసా పైసా కూడా పెట్టుకుని ప్లాట్లు కొనుక్కున్న వారికి నష్టం జరిగే విధంగా ఉన్నదని అన్నారు. కొంతమంది రాజకీయ నాయకుల ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా ఉన్న మూడవ ప్రతిపాదన వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఒకటి లేదా రెండు ఆప్షన్ల ఎంపిక చేసుకోవడం ద్వారా వ్యవసాయ భూములు మాత్రమే భూసేకరణ జరుగుతుందని దాని ద్వారా ఆ ప్రాంత భూములు ధరలు పెరిగి రైతులకు మేలు జరుగు తుందని, పారిశ్రామికంగా హెటల్స్, మెకానిక్ షెడ్లు, షోరూమ్స్, ఇతర స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ రావడంతో పట్టణ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. తక్కువ నష్టంతో ఎక్కువ ప్రయోజనాలు ఉన్నటు వంటి ఆప్షన్ ఒకటి మరియు రెండును ఎంపిక చేసుకోకుండా ఆప్షన్ మూడును ఎంపిక చేసుకోవడం వలన 2780 కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రోడ్ల విస్తరణ విషయంలో సంబంధిత ఆర్ అండ్ బి మంత్రి జోక్యం చేసుకొని ప్రజలకు ఎక్కువ నష్టం జరిగే ఆప్షన్ మూడు ప్రతిపాదనను ఉపసమరించుకొని, తక్కువ నష్టంతో ప్రజలకు ఎక్కువ మేలు జరిగే ఒకటి లేదా రెండు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపి 565 నల్గొండ బైపాస్ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల బాధితులతో కలిసి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పట్టణ నాయకులు నరసింహ, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో జరుగు సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

## కోట గోపి

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఈనెల 6,7 తేదీలలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యో గుల భవనంలో జరుగు సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడినారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడం కోసం పార్టీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నాంధున రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ శిక్షణ తరగతులకు 200 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాళ శంకర్ రెడ్డి, మండల నాయకులు తాటి విజయమ్మ అంతయ్య, జొగునురి దేవరాజ్, ముత్తయ్య, సోమయ్య పాల్గొన్నారు.



# కూరెళ్ళ వెంకట ఉదయ్ కృష్ణ మృతి పార్టీకి తీరని లోటు

## బిజెపి జిల్లా అధ్యక్షులు నాగ వర్షిత్ రెడ్డి

## ఆర్థిక సహాయం చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా, మండల పార్టీ అధ్యక్షులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కూరెళ్ళ వెంకట ఉదయ కృష్ణ ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి సోమవారం మునుగోడు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్య తో కలిసి కూరెళ్ల వెంకట ఉదయ్ కృష్ణ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామ ర్శించినారు. అనంతరం కుటుంబ సభ్యులకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి పంపిన రూ.50,000 ఆర్థిక సహాయం ను అందజేసి తన వంతు సహాయంగా రూ.10,000 ఆర్థిక సహాయంను అందజేశారు. కూరెళ్ళ వెంకట ఉదయ కృష్ణ మృతి బిజెపి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.అనంతరం మునుగోడు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్య తన వంతు సహాయంగా రూ.5000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు, జిల్లా కార్యదర్శి బొడిగ అశోక్ కుమార్ గౌడ్, బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు నరేందర్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, దుబ్బ జెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ భూరెడ్డి కళావతి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మందుల సామేల్



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి మామ, గుండ్ల సింగారం గ్రామా నికి చెందిన భూ రెడ్డి పుల్లారెడ్డి ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ సోమవారం పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, నాయకులు పన్నాల మల్లారెడ్డి, బండారు లింగారెడ్డి, చురుకంటి చంద్రారెడ్డి, నకిరేకంటి వెంకన్న, వల్ల మల్ల జయకర్, తాడూరి లింగయ్య, సజ్జన్ నాయక్, కుటుంబ సభ్యులు భూరెడ్డి సంజీవరెడ్డి, బద్దం ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాతో ఆకట్టుకున్న స్కేటింగ్ ప్రదర్శన



నడిగూడేం, మేజర్‌న్యూస్ : నడిగూడేం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, ఎంపిడిఓ కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ల్లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడకల్లో స్థానిక నాయకులు జర్మలిస్టు మహ్మద్ అఫ్జల్ మనవడు రెహాన్ జాతీయ జెండా పట్టుకొని చేసిన స్కేటింగ్ ప్రదర్శన చూపరులను ఆకుట్టుకుంది. ఈ సంధర్బంగా వినూత్న ప్రదర్శన చేసి ఆకట్టుకున్న రెహాన్ ను స్థానిక తహసిల్దార్ హేమా మాలిని, ఎస్ఐ అజయ్ కుమార్,ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు,ఎంపిడిఒ ఇమామం, పిఏసిఎస్ ఛైర్మన్ కొల్లు రామారావు లు అభినందిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సోమయ్య, ఎంపిటీసీ గుండు శ్రీను, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్, ఆర్ఐ గోపాల్ రావు, మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

# మారగాని అమ్మక్క కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సంఘం గ్రామానికి చెందిన మారగాని అమ్మ క్క ఇటీవల మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ సోమవారం సంఘం గ్రామంలోని మృతురాలు ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శిం చడం జరిగింది. వీరి వెంట సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.